క్ర. నం.: 74795

# రాధమ్మ పెళ్లి జరిగింది

కర్లపాలెం హనుమంతరావు




రాజూ, రాధా ప్రేమించుకున్నారు.

ప్రేమంటే?!

ఏమో ... నాకూ అట్టే తెలీదు.

''ప్రేమ అమావాస్య చందమామ. అందుకొనే దెంతమంది? వంద తక్కువ మూడు మంది!' అన్నాడో కవి!

అయితేనేం పాపం, రాజూ, రాధా ప్రేమించుకున్నారు. ప్రేమంటే వాళ్ళకూ తెలుసన్న మాట అనుమానమే. అయినా ప్రేమించుకున్నారు. పోనీ, కనీసం అలా అనుకుంటున్నారు.

వాళ్ళు మేధావులు కాదు కనక, సాధారణంగా అందరి లాంటి యువతీ యువకులే గనక 'ప్రేమంటే ఏమిటి?' అని ఆరా తీస్తూ కూర్చోలేదు. ఏదో హాయిగా అలా కాలక్షేపం చేస్తున్నారు.

కాలక్షేపమంటే అదే...ఏదో కొద్దిగా సరదాగా గడిపేయడం. సరే ... ఎంత కాలమని వూరికే అలా ప్రేమించుకుంటూ కూర్చుంటారు? బోర్ ... బోర్... కడుపు నిండేనా, కాలు నిండేనా? ఒక శుభ ముహూర్తంలో పెళ్ళికూడా చేసేసుకుందాం అని ప్రమాణాలు ఎక్స్ఛేంజి చేసుకున్నారు.

వాళ్ళయితే అనుకున్నారు... కుర్ర కారు. మరి ఇరుపక్షాల పెద్దలు 'తథాస్తు' అనద్దూ!

''మీవాళ్ళొప్పుకొంటా రంటావా, రాజూ!'' అని అడిగింది రాధ, ఆ రోజు సాయంత్రం ఎప్పటిలాగానే ఏకాంతంలో కూర్చున్నప్పుడు పెళ్ళి ప్రస్తావన తనే ముందు తెచ్చి.

''ఒప్పుకుంటారనే అనుకుంటున్నాను'' అన్నాడు రాజు, అనుమానాన్ని కూడా ధ్వనింపజేస్తూ.

''ఒకవేళ ఒప్పుకోకపోతే?''

''ఒప్పుకోకపోనూవచ్చు. ఇంత దూరం వచ్చిన తరవాత వెనక్కు తగ్గుతా ననుకున్నావా, రాధా!''

''అబ్బే ... అలా అని కాదు. వూరికే అడిగేన్లే. మరి మీదేమో బ్రాహ్మణ కులం. మేమేమో నాయుళ్ళం. కులాంతర మంటే మీవాళ్ళంత తొందరగా ఒప్పుకుంటారా అని. ''

''మరి మీ వాళ్ళు మాత్రం ఒప్పుకో వద్దూ కులాంతర వివాహానికి?''

''మా సంగతి వేరు, రాధా! మా నాన్న గారు కులాంతర వివాహం చేసుకున్నారు. మా అమ్మ ఆ రోజుల్లో కొద్దో గొప్పో పేరున్న నటి. ప్రసక్తి వచ్చింది గనక చెబుతున్నా—మా అమ్మది వడ్రంగి కులం. అయితేనేం, మా నాన్న గారు నాయుళ్ళయి ఉండీ ఆదర్శ వివాహం చేసుకోలేదూ! నేను గ్యారంటీ ఇస్తున్నాను, రాధా. మన పెళ్ళికి మా వాళ్ళు ఎంతమాత్రం అభ్యంతరం చెప్పరు. మా బ్రదర్ పోయి నేడు, ఫారిన్ నుండి తిరిగొస్తూ అమెరికన్‌ని పెళ్ళాడి మరీ వచ్చాడు—తెలుసా?''

''మీ వాళ్ళది చాలా విశాల దృక్పథం, రాధా! ఐ యామ్ రియల్లీ గ్లాడ్ ... మా వాళ్ళే ఒట్టి చాందసులు. మా చెల్లెలు శాంత—అదే బ్యాంకులో క్లర్కుగా చేస్తుందే—అది తన కొలీగ్‌ను చేసుకోవాలని మోజుపడితే శాఖాంతర మని అడ్డుపడుతున్నారు ...''

''మరి మువ్విప్పుడు ఏకంగా కులానికే ఎసరు పెట్టేస్తున్నావుగా. అయినా సరే, అడిగి చూడు. పెద్దల అంగీకారం ముందుగా కోరటం మన డ్యూటీ. నేనూ ఈ రోజే ఇంట్లో విషయం కదుపుతాను.''

''ఏ విషయం ... రేపు ఆదివారం సాయంత్రంలోగా ఇక్కడే తేలిపోవాలి. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్...'' అని నవ్వుతూ లేచాడు రాజు, రాధ చెయ్యి పట్టుకుని పైకి లేపుతూ.

''విష్ యూ ద సేమ్ ...'' అని నవ్వింది రాధ.

• • •

రాజు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఆఫీసరు. రాధ ఉమెన్స్ కాలేజీలో మూడో ఏడు చదువుతూంది. కాలేజీకి దగ్గరే ఆఫీసు. ఇద్దరూ తరుచు ఒకే కేంటీన్‌లో కలుసుకోవటంతో పరిచయం ప్రణయంగా మారింది. దానికి ఇద్దరూ అభిమానించే సినిమాలు, నవలలు బోలెడంత దోహదం చేశాయి. అనుభవంలేని ఉద్రేకపు వయసు పొంగొకటి తోడైంది.

ప్రణయం ముదిరి పాకాన పడింది.

రాజుకు శాంత అనే పెళ్లి కని చెల్లెలుతో పాటు, రాఘవ అనే ఉద్యోగం రాని గ్రాడ్యుయేట్ తమ్ముడూ, పించను రాని రిటైర్డు టీచరు తండ్రీ, వాదస్తం వదలని లక్ష్మికూడా ఉన్నారు. ప్రస్తుతానికా ఇంటికి రాజు జీతం రాళ్ళే దిక్కు. శాంత జీతం కట్నం కోసం దాస్తున్నారు.

ఆ రోజు ఆదివారం కావటంతో అందరూ ఇంట్లోనే ఉన్నారు. ఎప్పుడూ కాకి లాగా బయట పడి తిరుగుతుండే రాఘవకూడా ఇంట్లో నలత కారణంగా ఇంటి పట్టునే ఉన్నాడా పూట. భోజనాల దగ్గర పెళ్ళి ప్రస్తావన ఎత్తాడు రాజు.

''విన్నావురా, నీ ఘన కార్యం! నా అంత ఎత్తు ఎదిగిన వాడివి నీకేమని బుద్ధి చెప్పను! ఇంటి పెద్ద కొడుకుగా

నీకూ కొన్ని బాధ్యత లున్నాయన్న విషయం మరిచి పోయావురా?" అన్నాడు తండ్రి.

"నే నంత కాని పనేం చేశాను, నాన్నా! ఆ అమ్మాయి చాలా గుణవంతురాలు."

"గుణమొక్కటే చాలురా? కులం?"

రాజా మాట్లాడలేకపోయాడు.

తండ్రే అందుకున్నాడు: "నువ్వు చెప్పక పోయినా మాకు తెలుసు లేరా! నాయుళ్ళ ఈ సంబంధం చేసుకుంటే శాంతకు మళ్ళీ ఈ జన్మలో పెళ్ళవుతుందంటావా?"

"ఈశ్వరరావు నాకు బాగా తెలుసు. మేము కులాంతరం చేసుకున్నామని శాంతను వదులుకునే పాటి మూర్ఖుడు కాదు. శాఖాంతరమని మీరే రాద్ధాంతం చేస్తున్నారు కానీ..."

"ఏమైనా మాకీ సంకరజాతి పెళ్ళిళ్ళు ఇష్టం లేదురా, మేం మళ్ళీ అందరిలో తలెత్తుకు తిరగాలా, వద్దా?" అని అందుకుంది తల్లి.

"రాధ వాళ్ళ కుటుంబం సంగతి మీకు తెలీక అలా అంటున్నారమ్మా. ఉప ఎన్నికలుండటానికి ఎంతమంది నాయకులు, బిజినెస్ మేగ్నెట్లు క్యూలో ఉన్నారో తెలుసా? రాధ తండ్రి ప్రముఖ కాంట్రాక్టర్. ఈ దఫా కూడా పోటీ చేయబోతున్నాడు. మంత్రి పదవి ఖాయమంటు ...నెగ్గకపోయినా ఏదో ఒక పదవి దక్కుతుంది. అలాంటివాళ్ళతో ...గిన తలనొప్పులు కాదు. గొప్ప ...ము. అందుకే మీ మహదేవన్నయ్య ...న ఇన్ని సిద్ధాంతాలు చెప్పి కోడ ...కోసం రాధ తండ్రి చుట్టూ తిరుగుతున్నాడు. అంత పెద్ద రాజకీయ నాయకుడికి లేని 'సంకరతనం' మన కెందుకమ్మా?"

"ఏమో! బాబూ! కాలి కేస్తే వేలికి, వేలికేస్తే కాలికి."

"అది కాదమ్మా. తమ్ముడు ఎంత కాలం నుండి బియ్యేస్సీ ఫస్టుక్లాసులో ప్యాసయ్యీ ఖాళీగా ఉంటున్నాడు? ఇంకెంత కాలం ఉన్నా వాడికి ఉద్యోగం రావటం కల్ల, ఏ సిఫార్సో, మూటో లేకపోతే. పీడీ సంగతి ఒక్కసారి ఆయన చెవిన బడిందా—క్షణాల్లో ఉద్యోగం రెక్కలు కట్టుకుని వాలిపోతుంది."

"రానీయిరా. అప్పుడే చూద్దాం" అని లేచిపోయాడు తండ్రి. ఆయన మెత్తబడి పోయాడని తెలుస్తూనే ఉంది.

రాఘవకు ఉత్తేజ మొచ్చేసింది ఉద్యోగ మొస్తుందన్న ఆశ తోటి. "అయినా ఈ రోజుల్లో కులం గిలం అంటే ఎవరు పట్టించుకుంటున్నారే, అమ్మా! అందాకా

కుసుమ పరాగం

-పి. సుధారాణి



ఎందుకు? పెద్ద సూక్తులు చెబుతున్నావు కద నువ్వు మొన్న స్కూళ్ళ ఇన్‌స్పెక్టరు గారు క్రిస్టియనైనా వట్టింట్లో నాన్నగారి పక్కన అతేసి అన్నం పెట్ట లేదూ? అప్పుడెక్కడికి పోయిందో కులం? ఆయన అధికారి. పించను వ్యవహారం తొందరగా సెటిలు చేస్తాడేమోనన్న ఆశ కొద్దీ మీరు తాత్కాలికంగా కులం సంగతి మరిచిపోయారు. అందరూ అంతేలే. ఈ రోజుల్లో అలాంటివి అవసరమయితే తప్ప ఎవరూ పట్టించు కోవటమే లేదు."

"ఏమోరా, బాబూ! అవ్యక్తపు మనిషిని. నన్నెందుకు చంపుతారు? అయినా చూస్తూ చూస్తూ ఆ అంట రాని పిల్లని వట్టింట్లోకి ఎట్లా రానీయనురా?"

శాంత అందుకుంది: "అంటరానితనం ఏ కులంలో లేదే ఈ రోజుల్లో! మొన్న నువ్వూ, నేనూ రామలక్ష్మి కూతురు పుట్టిన రోజు పండగకు మనవాళ్ళే గదా అని వెళ్ళామా! ఏమయిందీ? నిన్ను ఆ పసిపిల్లను ముట్టుకోనిచ్చారా? మర్యాదగా పలకరించారా? ఎందు కొచ్చావిక్కడికి అన్నట్లు మాట్లాడలేదూ! వాళ్ళు మరి మన కులం వాళ్ళేగా. ఎందుకు మనల్ని అంటరాని వాళ్ళుగా చూశారు? వాళ్ళకు లాగా సినిమా హాళ్ళు, రైసు మిల్లులు లేవనేగా? బీద బడిపంతులు భార్యవనేగా!"

"మీ రెండుమా చదవేసిన వాళ్ళు, తల్లీ! తిమ్మిని బమ్మిని, బమ్మిని తిమ్మిని చేయగలరు. అయినా తల్లితండ్రులం, మేం కోరుకునే దేమిటి? మీ సుఖమేగా? మీరు చల్లగా ఉండటం కావాలి మాకు. మీ కిదే ఇష్టమను కుంటే అట్లాగే కానీయండి. లోకం మారిందంటున్నారుగా—రాఘవగాడికన్నా ఉద్యోగమొస్తే అదే పది వేలు—అదే మాకు పెద్ద బెంగయిం దిప్పుడు" అనేసి కంచాలు తీసుకుని వెళ్ళి పోయింది రాజా తల్లి.

"హిప్ హిప్ హ్రే" అని అరిచాడు రాఘవ సంతోషం పట్టలేక.

"పెద్దవాళ్ళకు ఇబ్బంది పెట్టకుండా పెళ్ళి జరిగి పోతుంది" అని తృప్తిగా నిట్టూర్చాడు రాజా.

ఈశ్వరరావుతో కుదురుకున్న పెళ్ళి మళ్ళీ ఖాయమయ్యే సరికి శాంత కళ్ళ లోకి మెరుపు లొచ్చేశాయి.

రాజా ఆ సాయంత్రమే రాధ కోసం పార్కు కెళ్ళాడు ఎంతో ఉత్సాహంతో. రాధ పార్కుకు రాలేదు. ఎంత నిరుత్సాహం కలిగిందో!

మరునాడు కేంటీన్‌లోనూ కనిపించ లేదు. కాలేజీలో వాకబు చేస్తే క్లాసుకే రాలేదన్నారు. అయోమయం అనిపించింది. రాధ ఇంటికి వెళ్ళాడు. తాళం కప్ప వెక్కిరించింది. వారం రోజులయింది కానీ, రాధ జాడ అంతు పట్టలేదు. పిచ్చెత్తిపోయి నట్లయింది రాజాకు.

ఆ రోజు పోస్టులో రాజాకు కవరొచ్చింది. ముత్యాలు పేర్చినట్లుండే రాధ దస్తూరిని చూడగానే ఆనందంగా ఆత్రతగా చింపాడు రాజా. శుభలేఖ బయట పడింది. చిన్న ఉత్తరమూ ఉంది.

"రాజాగారికి—

అర్థమయి ఉంటుందనుకుంటాను. నా పెళ్ళి నిశ్చయమై పోయింది. వరుడు మా నాన్నగారికి పార్టీ టిక్కెట్టు ఇప్పించాల్సిన రాజకీయ నాయకుడి ఏకైక పుత్రరత్నం. మన విషయం ఆ రోజు ఇంట్లో కదిలించిన రోజు మా వాళ్ళ నిజ స్వరూపాలు బయట పడ్డాయి. 'నీ పెళ్ళి మీద నేను బోలెడన్ని ఆశలు పెట్టుకున్నాను, తల్లీ! అవి కల్ల అయిపోవటానికి లేదు. వియ్యాని కైనా, కయ్యాని కైనా సమ ఉజ్జీ ఉండాలి' అని నాన్న గారు కొట్టి పారేశారు. నా మొండితనం తెలిసి మా వాళ్ళు నిర్బంధంగా నన్ను విశాఖపట్నం తీసుకొచ్చారు. వరుడి దీ వూరే. ఈ పెళ్ళితో మా నాన్నగారికి పార్టీ టిక్కెట్టు దొరుకుతుంది. అన్నయ్యకు పెద్ద కంపెనీలో జనరల్ మానేజరు పోస్టు దక్కుతుంది. అమ్మకు డాన్సు స్కూలు పెట్టుకోవటానికి పర్మిషన్, ఫండ్సూ దొరుకుతాయి. మరి నాకో...? ఏం దొరుకుతుంది? జ్ఞానం.

మనం అభిమానించే సినిమాల్లో, నవలల్లో ఉండే పుంఖానుపుంఖాల ఉపన్యాసాల తాలూకు కులాలు, మతాలు వాటి మధ్య అసమానతలు, దోపిడీ, ఘర్షణ అంతా ఆచరణలో వట్టి ఫాల్స్ అనీ, మనిషికీ మనిషికీ మధ్య పెరుగుతున్న అసమానత అన్నిటికీ కారణం ఏకైక పదార్థం ఒక్కటే. అదే 'ఆర్థికం' అనే జ్ఞానం మాత్రం మిగిలింది, రాజా!

వీలైతే నన్ను క్షమించు.

ఇట్లు,
— రాధ."

రాజాకు నవ్వొచ్చింది. 'క్షమించటానికి తనెవరు? రాధ తల్లి తండ్రులను తప్పు పట్టటానికి తన కెక్కడ నైతికంగా హక్కుంది? తమ్ముడికి ఉద్యోగం వస్తుందనీ, తండ్రి సమస్య తీరుతుందనీ, సంఘంలో మరో మెట్టు పైకి ఎక్కగల మని నచ్చ చెపితే గద, తన తల్లి దండ్రులు కులం అడ్డనుకూడా కాదని ఒప్పుకుంది! అదే మార్గం రాధ తల్లి దండ్రులు తొక్కారు. రాధ నాన్నగారు కులాంతర వివాహం చేసుకుందీ, రాధ అన్న అమెరికన్ అమ్మాయిని చేసుకుందీ, శాంత పెళ్ళిని ఈశ్వరరావుతో తల్లి దండ్రులు నిరాకరించిందీ, తన పెళ్ళిని రాధతో అంగీకరించిందీ అంతా ఒకటే ఆలోచనతోనే కదా—ఆర్థికకొలమానమే ప్రమాణమయింది గదా అన్ని పెళ్ళిళ్ళకూ...ఆఖరికి ఆదర్శ వివాహాల కూడా!

కిందివాడు పై మెట్టుకు ఎగబాకాలని చూస్తే, పైవాడు ఇంకా పై మెట్టుకు పాకులాడుతూ ఈ 'గాప్' ను సదా రక్షించు కోవటానికే చూస్తాడా?! అడుగున ఉన్న మనిషి పైన ఉన్న వాడి కాళ్ళు పట్టుకుని ఎగబాకాలని చూస్తుంటే, పైన ఉన్న వాడు క్రింది వాడి నెత్తిమీద కాలు పెట్టి ఇంకా పైకి ఎగబాకాలని చూస్తున్నాడు! మనసులకు సంబంధించిన 'పెళ్ళి' వ్యవహారంలో కూడా ఇంతే, ఇంతే.

ఏమయితేనేం, రాధమ్మ పెళ్ళి జరిగి పోయింది—రాజాతో మాత్రం కాదు.